# లీవ్ ట్రావెల్ కన్సెషన్ –LEAVE TRAVEL CONCESSION- LTC

## పరిచయం:

ప్రభుత్వ ఉద్యోగి సెలవు పై అతని కుటుంబముతో కలిసి ఉద్యోగ ప్రదేశము నుండి (హెడ్ క్వార్టర్స్ ) నుండి స్వస్థలము నకు గాని, రాష్ట్రములో ఎ ప్రదేసనికైన గాని వెళ్లి వచ్చుటకు అగు ప్రయాణ ఖర్చులను చెల్లించుటనే "లీవ్ ట్రావెల్ కాన్సెషన్" LTC అంటారు. సర్వీసు మొత్తములో ఒకసారి బ్లా కు పిరియడ్ లోనివివరి రెండు సంవత్సరాలలో దేశము లోని ఎ ప్రదేశానికైనా వెళ్లి వచ్చుటకు అనుమతించబడినది.

దీని పూర్తి వివరాల మరియు టి.ఎ రేట్ల కొరకు జివోలు. జీవో నం. 151 , జీవో.నం .129, జీవో.సం.98 లు చూడగలరు.

## :: నిబంధనలు ::

**1. అర్హత** : 5 సం కనీస సర్వీసు గల టెంపరరి ఉద్యోగులతో సహా అర్హులు. కంటిన్జెంట్ సిబ్బంది పార్ట్ టైం ఉద్యోగులు దీనికి అర్హులు కారు.

**2 . స్వస్థలం (HOME TOWN)**: ఉద్యోగి జన్మస్థలం లేదా అతని తల్లి తండ్రులు, దగ్గర బందువులు నివసించు స్థలం లేదా ఉద్యోగి స్థిరాస్థికలిగి ఉన్న స్థలం, ఉద్యోగములో చేరకముందు నివాసమున్న స్థలం స్వస్థలముగా పరిగణించబడుతుంది. ఉద్యోగి తానూ మొదట సారిగా ఎల్ టి సి వాడుకొనే ముందు స్వస్థలం ధృవీకరిస్తూ నిర్ణీతఫారం లో డిక్లరేషన్ ఇవ్వాలి. దానిని కంట్రోలింగ్ అధికారి అప్రూవ్ చేసి కార్యలయాధిపతి కిపంపినచో, వారు దానిని సర్వీసు రిజిష్టర్ లో నమోదు చేస్తా రు ఉపాధ్యాయులకు ఎం ఇ వో / ప్రధానోపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయులకు డి వై ఇ వో నమోదు చేస్తా రు ఈ డిక్లరేషన్ సర్వీసు మొత్తంలో ఒక సారి మార్చుకోవచ్చు.

**3. కుటుంబం:**

టి.ఎ నిబంధనలలో నిర్వచించబడిన కుటుంబమే దీనికి కూడా వర్తిస్తు ంది ఉద్యోగి, అతని కుటుంబం వేర్వేరుగా గాని, కలిసి గాని ఎల్ టి సి వాడుకోవచ్చును. ఉద్యోగి కుటుంబం వేరే చోట నివాసముంటు ఈ సౌకర్యం ఉపయోగించుకొనకపోతే అట్టిఉద్యోగి స్వస్థలము వెళ్లి వచ్చుటకు ఎల్ టి సి వాడుకోవచ్చును. భార్యా, భర్తా కలిసి వాడుకొనేటప్పుడు ఒక్కరే ఎల్ టి సి ని క్లయిం చెయ్యుటకు అర్హులు. కుటుంబ సభ్యులు ఒక బ్లా కు పిరియడ్ లో ఒక సారి మాత్రమె ఎల్ టి సి కిఅర్హులు. ఈ సౌకర్యం సంతానములో ఇద్దరికే పరిమితం చేయబడినది.

## 4. బ్లా కు పిరియడ్:

ప్రతి నాలుగు సంవత్సరాల కాలం ఒక బ్లా కు పిరియడ్ గా పరిగణించబడుతుంది మొదటి రెండు సంవత్సరాల నందు స్వస్థలం పోవుటకు, తదుపరి రెండు సంవత్సరాల కాలం లో రాష్ట్రం లో ఎ ప్రదేశమునకు గాని, లేదా హోం టౌన్ నాకు గాని, సర్వీసు మొత్తం లో ఒక సారి దేశములో ఎ ప్రదేశానికైనా వెళ్లి వచ్చుటకు ఎల్ టి సి వినియోగించుకోవచ్చును.

## 5. తీసుకోవలసిన సెలవు:

క్యాజువల్ సెలవు గాని, లేక అర్హత గల ఏ ఇతర సెలవు గాని పెట్టు కొని వెళ్ళాలి ప్రభుత్వ సెలవు దినాలతో కలిపిగాని, కలపకుండా కాని వినియోగించుకోవచ్చు. కాని కేవలం ప్రభుత్వ సెలవులలో మాత్రమె వినియోగించు కోవటానికి వీలులేదు

## 6. అడ్వాన్స్:

ఎల్ టి సి పై వెళ్లి వచ్చుటకు గాను అంచనా వేయబడిన మొత్తం ఖర్చు లో 80 శాతం వరకు అడ్వాన్స్ పొందవచ్చును. మిగిలినది ప్రయాణం పూర్తి చేసివచ్చి పైనల్‌బిల్ సమర్పించిన తరువాత చెల్లిస్తా రు

## 7. చెల్లించబడే మొత్తం:

మొదటి 2 సం. లలో స్వస్థలమునకు వెళ్లినప్పడు గాని రెండవ బ్లా కు పిరియడ్ లోరాష్ట్రం లోని ఏ చోటుకైనాను వెళ్లినప్పడు గాని పూర్తి దూరమునకు చెల్లింపు ఉండును. ఇతర రాష్ట్రములలో స్వస్థలము గలవారు ఉద్యోగం చేయు స్థలం నుండి మన రాష్ట్ర సరిహద్దు వరకు గల దూరం నాకు మాత్రమె చెల్లింపు ఉంటుంది రైలు మార్గము నుండి, ఏ ఇతర వాహనం పై ప్రయాణించి నను, దగ్గరి రైలు మార్గము ద్వారా ప్రయాణం చేసినప్పడు అయ్యే చార్జి లను ( TA నిభందనల మేరకు) చెల్లిస్తా రు రైలు మార్గం లేనిచొ బస్సు (అర్హత ను బట్టి డీలక్స్ సర్వీసు వరకు) చార్జీలను చెల్లిస్తా రు దేశం లోని ఏ ప్రదేశానికైనా వెళ్ళే సందర్భంలో ప్రయాణ దూరం 3500km , క్లెయిం మొత్తం రూ.12500/- గరిష్టం గా అనుమతిస్తా రు

## 8. క్లెయిం చెయ్యుట:

ఎల్ టి సి మొత్తం ను క్లెయిం చేయునప్పడు TA బిల్లు నకు టిక్కెట్లను గాను కాష్ రసీదు గాని, స్వంత డిక్లరేషన్ గాని, బస్సు టిక్కెట్లు గానిజతపరచవలెను. తిరుగు ప్రయాణం పూర్తి అయిన 30 రోజుల లోగా బిల్లు నుపంపుకోవాలి. లేనిచో 15 % కొత విధించబడుతుంది. ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఎం ఇ వో, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు ఉప విద్యశాఖాదిఖారి మంజూరు అధికారిగా ఉంటారు

## TA RULES AS PER GO.Ms.No.129, Dated 17.4.10

| Grade | Scale | ON TOUR | | | | |
|---|---|---|---|---|---|---|
| | | DA | | LODGING CHARGE | | |
| | | Within State | Outside State | Hyd, Secund Towns | Metropolitan Cities | Other All Towns |
| I | 25600-50560 and Above | 300 | 400 | 750 | 875 | 500 |
| II | 13660-38570 to 23650-49360 | 200 | 300 | 450 | 525 | 300 |
| III | All Other Employees | 150 | 200 | 300 | 350 | 200 |

గమనిక :

- స్కేలు ను బట్టి ఉద్యోగులు గ్రేడ్ లుగా విభజించబడ్డా రు
- టి ఎ చెల్లింపునకు ఉద్యోగి పోస్ట్ యొక్క ఒరిజినల్ స్కేల్ మాత్రమే పరిగణనలోనికి తీసుకోబడుతుంది.
- 6/12/18/24 స్కేళ్ళు పరిగణనలోనికి తీసుకోబడవు.
- ప్రధాన కేంద్రం నుండి బయలు దేరిన తదుపరి 12 గంటలు, ఆపై కాలానికి పూర్తి డిఎ, ఆరు గంటలపైన, 12 గంటల లోపు సగము డిఎ ఇస్తా రు ఆరు గంటలు తగ్గితే డిఎరాదు.
- రాష్ట్రం లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, వరంగల్, హైదరాబాద్, పట్టణాలలో మకాం చేసిన వారికి లాడ్జి ంగ్ చార్జి లు పై రేట్ల ప్రకారం ఇస్తా రు ఐతే డిఎ 25% తగ్గిస్తా రు
- రాష్ట్రే తర ప్రాంతాలకుపోతే ఆయా రేట్ల ప్రకారం ఆ పట్టణ తరగతి లాడ్జి ంగ్ చార్జీలు చెల్లిస్తా రువారికి కుడా 25% డిఎ తగ్గిస్తా రు
- మొదటి తరగతి రైలు ప్రయాణం నాకు అర్హత గలవారు ఎసి చైర్ కార్, ఎసి టూ- టైర్ స్లీ పెర్ లేదా ఎసి త్రీ టైర్ స్లీ పెర్ లోనైనా ప్రయాణం చెయ్యవచ్చు.
- ఢిల్లీ మరియు రాష్ట్రేతర ప్రాంతాలలో మకాం చేసినప్పుడు టాక్సీ లేక ఆటో చార్జి రైల్వే స్టేషన్ నుండి బస చెయ్యు స్థలంనకు రాను పోను ఇవ్వబడును
- స్వంత మోటార్ కార్ కు ప్రతీ కిలోమీటర్ కు 10 రూ .చొప్పున, స్కూటర్ ప్రతీ కిలోమీటర్ 4 రూ మైలేజ్ అలవన్స్ ఇవ్వబడును.
- 8km నుండి 32km వరకు ప్రయాణం చెయ్యు వారికి పై రేటు ప్రకారం మైలేజ్ ఒక రోజు డిఎ కు మించకుండా ఇవ్వబడును.
- 32km మించి ప్రయాణం చేయ్యువారికి మైలేజ్ మరియు డిఎ ఇవ్వబడును.
- ఉద్యోగి కోరిక పై బదిలీ జరిగిన చొ టిఎ మరియు డిఎ లు ఇవ్వరు.
- రోడ్ ప్రయాణం లో స్వంతానికి రెండు, ముగ్గురు కుటుంబ సభ్యుల వరకు ఒక మైలేజ్, ఆ పై నున్న వారికి మరొక మైలేజ్ ఇస్తా రు